పత్రికా ప్రకటన

జిల్లా ఉత్తమ ర్యాంకు సాధనకు సహకరించండి

జిల్లా కలెక్టర్ డా.యం.హరిజవహర్‌లాల్

విజయనగరం, జూలై 31 : విజయనగరం జిల్లా ఉత్తమ ర్యాంకు సాధించడానికి అన్ని శాఖలు పరస్పర సహాయ సహకారాలతో, అంకిత భావంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా.యం.హరిజవహర్‌లాల్ సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, నీతి అయోగ్ ప్రకటిస్తున్న ర్యాంకులలో కొన్ని అంశాలలో జిల్లా వెనుకబడి ఉండడాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ ఆదిశగా సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అన్ని శాఖలను శాఖలవారీగా క్రింది స్థాయి నుండి పైస్థాయి వరకు సమీక్షించి దిశ నిర్ధేశం చేసారు. ఆయా శాఖలలో ఉన్న గ్యాప్‌లను గుర్తించి తగు సూచనల ద్వారా అంతరాలను సరిదిద్ది తదుపరి సమావేశానికి ప్రగతి కనబడేలా పనితీరును మెరుగుపర్చే విధంగా ప్రోత్సహించారు.

ఉద్యానవన శాఖ ప్రగతిని సమీక్షిస్తూ 8 వేల హెక్టార్లలో పండ్ల తోటల పెంపకం లక్ష్యం కాగా 427 హెక్టార్లలో చేపట్టడం జరిగిందని, విస్తీర్ణం పెంచడానికి గల ఆటంకాలను ప్రణాళికాయుతంగా అధికమిస్తూ తగు లక్ష్యాలను నిర్ధేశించుకోవాలని సూచించారు. ఆగష్టు నెలాఖరు నాటికి ప్రస్తుతం ఉన్న 11వ ర్యాంకు నుండి కనీసం 10వ ర్యాంకు సాధించాల్సిందేనని ఆదేశించారు. బృంద నాయకులుగా ఉద్యానవన శాఖ ఉప సంచాలకులు, ఎ.పి.ఎం.ఐ.పి పథక సంచాలకులు టాస్క్ మేనేజ్‌మెంటు ద్వారా పోటీ పడి పనిచేయాలని, వెనుకబడిన వారిని ప్రోత్సహించాలని సూచించారు.

నైపుణ్యాభివృద్ధిలో జిల్లా వెనుకబడి ఉందని, యువతకు అవసరమైన శిక్షణలను అందజేసి ఉపాధి కల్పించే దిశగా క్యాలండర్ తయారు చేయాలని, క్యాలండర్ ప్రకారం శిక్షణలు అందజేసి ఉత్తమ ర్యాంకు సాధనకు కృషిచేయాలని డిఆర్‌డిఎ, మెప్మా పి.డి.లను, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఎస్.బి.ఐ. మేనేజర్‌ను, ఐటిడిఎ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యాస్పిరేషన్ జిల్లాలలో నైపుణ్యాభివృద్ధి అంశంలో వెనుకబడి ఉన్నామని గుర్తించి ప్రస్తుతం ఉన్న 15 శిక్షణా కేంద్రాలతో పాటు అదనంగా శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి డిమాండ్ ఉన్న అంశాలలో శిక్షణలు ఇవ్వాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణలో గుర్తించదగ్గ ప్రగతి కనబడటం లేదని ఆవేదన వ్యక్తపర్చారు.

వైద్య ఆరోగ్య శాఖను సమీక్షిస్తూ నాన్ కమ్యూనకబుల్ వ్యాధుల రేటు తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు తగు విధంగా ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాన్ కమ్యూనకబుల్ వ్యాధుల రేటు 1.49 ఉందని దానిని 0.12కు తీసుకురావల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేసారు. నాన్ కమ్యూనకబుల్ వ్యాధుల పెరుగుదలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపిస్తున్న పలు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణకు విస్తృత ప్రచారం గావించాలన్నారు. అందుకు ఎ.ఎన్.ఎం., ఆశా వర్కర్లతో పాటు అంగన్వాడీ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచిస్తూ పలు స్వచ్ఛంద సంస్థలు, ఎస్.హెచ్.జి.లు, డ్వాక్రా సభ్యులు కమ్యూనిటీ బేస్డ్ సంస్థలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రాంతాల వారీగా, ఆహారపు అలవాట్లు, కట్టుబాట్లు, నిరక్ష్యరాస్యత, పేదరికం తదితర అంశాలు వ్యాధులు ప్రబలడానికి కారణాలుగా కన్పిస్తున్నప్పటికి వాటిని అధికమించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో బయోమెట్రిక్ విధానం అమలులో 5వ స్థానంలో ఉన్నామని, కనీసం 3వ స్థానం సాధించాలని కోరారు.

..2

స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమీక్షలో 5 సంవత్సరాల లోపు పిల్లలలో తక్కువ బరువు ఉన్న పిల్లలు 15 శాతం ఉన్నారని వాటిని తగ్గించాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ స్పష్టం చేసారు. అందుకు అవసరమైన పౌష్టికాహారం అందించడం, వ్యాధి నిరోధక చికిత్సలు అందించడంతో పాటు మహిళల ప్రవర్తనలో మార్పును తీసుకురావలని సూచించారు. స్త్రీ శిశు సంక్షేమ ఏ అంశంలోనూ వెనుకబడరాదని తెలియజేస్తూ ప్రతీరోజు స్టేటస్టికల్ నివేదికలు తీసుకొని విశ్లేషించి వెనుకబడటానికి కారణాలు గుర్తించి మెరుగుపర్చుకోవాలని సూచించారు. నాన్ కమ్యూనకబుల్ వ్యాధులు నియంత్రణలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాధ్యత వహించి వైద్య ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆదేశించారు.

ఈ సమావేశాలలో సంయుక్త కలెక్టర్- 2 జె.సీతారామారావు, ముఖ్య ప్రణాళికాధికారి జె.విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ ఉప సంచాలకులు శ్రీనివాసరావు, ఎపిఎంఐపి పి.డి. లక్ష్మునాయుడు, వారి క్రింది స్థాయి అధికారులు, డిఆర్ డిఎ, మెప్మా పి.డి.లు సుబ్బారావు, పాండురంగారావు వారి క్రింది స్థాయి అధికారులు, డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్ డా.ఉషశ్రీ, మెడికల్ సూపరింటెండెంట్ డా. సీతారామారాజు, డిప్యూటీ డియంహెచ్ఓలు, మెడికల్ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ పథక సంచాలకులు వసంతబాల, సిడిపిఓలు, ప్రోజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

జారీః జిల్లా పౌర సంబంధాల అధికారి, విజయనగరం.